## విజయవాడ మెనోపాజ్ సొసైటీ వార్షిక సదస్సు




వివరాలు మెయిన్ లో


మనం

కృష్ణా / గుంటూరు

ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు

సోమవారం | 8 | డిసెంబర్ | 2025 | పేజీలు: 5







# విజయవాడ దుర్గమ్మ గుడికి పోటెత్తిన భక్తులు

3 లో

ఆదివారం గుడికి పోటెత్తిన భక్తులు.

విఐపి దర్శనాలు రద్దు

సామాన్య భక్తులకే తొలి ప్రాధాన్యత ఇచ్చిన ఈవో

-విజయవాడ సెంట్రల్, మనం న్యూస్

## సంగీతం సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుంది

4 లో

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పర్యాటక రంగాన్ని ప్రోత్సహిస్తున్నాయి.

కేంద్ర పర్యాటక శాఖ అడిషనల్ డైరెక్టర్ జనరల్ వెంకట రామన్ హెగ్డే

కార్యక్రమంలోపాల్గొన్న గవర్నర్



## యధావిధిగా పిజిఆర్ఎస్ కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



3 లో

## రాష్ట్రంలోనే మొదటి విజన్ 2047 కార్యాలయాన్ని విజయవాడ సెంట్రల్ ఘనంగా ప్రారంభించిన టీడీపీ ప్రజా ప్రతినిధులు



**విజయవాడ సెంట్రల్ డిసెంబర్ 7 (మనం న్యూస్ ):** విజయవాడ ప్రతి నెల సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు చేసే సంక్షేమ కార్యక్రమాల వివరాల మాగజైన్ ఆవిష్కరించారు బోండా ఉమా ఏ కార్యక్రమం చేపట్టినా అత్యంత క్రమబద్ధంగా, నాణ్యతతో నిర్వహించడం మనందరికీ తెలిసిందే ఎంపీ కేశినేని శివనాథ్ సెంట్రల్ నియోజకవర్గంలోని బి ఆర్ టి ఎస్ రోడ్డు ఎస్ టి వి ఆర్ మున్సిపల్ హై స్కూల్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ప్రారంభోత్సవం ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వర రావు , విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని), దూదేకుల సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న ప్రారంభించారు ఈ సందర్భంగా ముందుగా కేశినేని శివనాద్ చిన్ని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి నియోజకవర్గ అభివృద్ధి కోసం స్పష్టమైన రోడ్మ్యాప్పు రూపొందించారు అని, ప్రతి నియోజకవర్గంలో అధికారిక ఎమ్మెల్యే కార్యాలయాలతో పాటు ఆ నియోజకవర్గానికి ప్రత్యేకంగా 'విజన్ డాక్యుమెంట్ -2047' నుతయారు చేసి అమలు చేయడానికి ఏడుగురు అధికారులను ప్రత్యేకంగా నియమించారు..ఈ అధికారుల పర్యవేక్షణలో ప్రతి నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను సన్నద్ధం చేసి అమలు చేయడం రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది అని, ఇవాళ రాష్ట్రంలోనే మొదటిగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీ బొండా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో కొత్త కార్యాలయాన్ని ప్రజల కోసం అందుబాటులోకి తీసుకురావడం పట్ల అందరికీ ఎంతో ఆనందంగా ఉంది అని,2014 ముందు ఈ ప్రాంతం ఎలా ఉండేదో - 2014 నుండి 2019 వరకు ఎంత భారీ అభివృద్ధి జరిగినదో ప్రజలు స్వయంగా చూశారు అని, గత ప్రభుత్వ కాలంలో ఆగిపోయిన అనేక రోడ్లు, బ్రిడ్జిలు, రోబో -రెబ లు, డ్రైనేజ్ పనులు, ట్రాఫిక్ సద్దుబాటు పనులు - ఇప్పుడు తిరిగి వేగంగా ప్రారంభమౌతున్నాయి అని.ప్రజలతో నిత్యం ఉంటూ, వారి సమస్యలను ప్రత్యక్షంగా విని పరిష్కారాలు చూపించే నాయకుడు బొండా ఉమా జీవో నంబర్ 30 అమలులోనూ, రెవెన్యూ శాఖతో పదేపదే సమీక్షలునిర్వహిస్తూ సమస్యలను పరిష్కరించటం జరిగింది అని, ప్రతి నెలా నిర్వహించే కార్యక్రమాలు, ప్రజలకు అందించే సేవలు- ఇవన్నీ మాగజైన్ రూపంలో కూడా ప్రజలకు చేరవేస్తున్నారు. ఇటువంటి వినూత్న కార్యక్రమాలు ప్రజలకు ఎన్నో రకాలుగా ఉపయోగపడతాయి, ఇలాంటి మంచి కార్యక్రమాలు సెంట్రల్ నియోజకవర్గంతో పాటు ఎన్టీఆర్ జిల్లాలోని మరిన్ని నియోజకవర్గాల్లో కూడా ప్రారంభించనున్నట్లు తెలియజేసారు.. ఈ సందర్భంగా బోండా ఉమా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు, రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన విజన్-2047 యాక్షన్ ప్లాన్ అమలుకు ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేక కార్యాలయాలను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుని మొట్టమొదటి కార్యాలయాన్ని సెంట్రల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేశామని, ప్రతి నియోజకవర్గ శాసనసభ్యుడు ప్రజలకు మరింత చేరువగా ఉండి - అభివృద్ధి, సంక్షేమం,ఉపాధి-ఉద్యోగ అవకాశాల విస్తరణ కోసం ప్రత్యేక డాక్యుమెంట్ రూపొందించి, దాన్ని అధికారుల ద్వారా అమలు చేయడానికి ఎంఎల్ఏనే చైర్మన్గా నియమిస్తూ ఈ కార్యాలయాలు ఏర్పాటు చేయబడుతున్నాయి అని...సింగ్నగర్లో ఇప్పటికే నా వ్యక్తిగత ఎమ్మెల్యే కార్యాలయం 10 డివిజన్లకు సేవలందిస్తోంది, ఇప్పుడు ఈ కొత్త యాక్షన్ ప్లాన్ ఆఫీసు ద్వారా మిగిలిన 11 డివిజన్లకు ఇక్కడ అందుబాటులో ఉంటుందని, మొత్తం నియోజకవర్గ ప్రజలు ఈ కార్యాలయం ద్వారా నేరుగా సేవలు అందుకోగలరు అని, ఇక్కడ మా సిబ్బంది మరియు అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలియజేసారు. ఈ వేడుకల్లో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, ఇన్చార్జులు, రాష్ట్ర నాయకులు వేలాదిమంది పాల్గొన్నారు.

## లక్ష కోట్లు దోసుకున్న జగన్ కి పరాకమణి కేసు చాలా చిన్నది

### మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న



**విజయవాడ తూర్పు డిసెంబర్ 7 (మనం న్యూస్):** వైఎస్ జగన్ పరకామణి చోరీ కేసుపై చేసిన వాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయి. విజయవాడ ఎంపీ కార్యాలయంలో జరిగిన విలేకరి సమావేశంలో బుద్ధా వెంకన్న మాట్లాడుతూ లక్షల కోట్లు దోచుకున్న జగన్ కి పరకామని కేసు చాలా చిన్నదే.వైయస్ జగన్ కు మతి భ్రమించింది.పరకామణి కేసులో ముద్దాయి రవికుమార్ సాక్షాత్తు తప్పును ఒప్పుకున్నాడు.దొంగను జగన్ ఎందుకు వెనకేసుకొస్తున్నారు.ముఖ్యమంత్రిగా జగన్ భక్తితో దేవుడి దగ్గరికి వెళ్లలేదు.. ప్రజల కోసం మాత్రమే వెళ్ళాడు.రవికుమార్ ఆస్తి మొత్తం దేవుడు సొమ్మే.సిట్ విచారణలో అన్ని బయటకు వస్తాయి.జగన్ పరకామణి కేసు చిన్నదనీ వ్యాఖ్యానించడం.. వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలను కించపరచడమే.వైయస్ జగన్మోహన్ రెడ్డి వెంకటేశ్వర స్వామి భక్తులకు క్షమాపణ చెప్పాలి.ఇప్పటికే ఈ కేసులో ఒక ముద్దాయి హత్యకు గురయ్యాడు.రేపు రవికుమార్ కూడా హత్యకు గావించబడొచ్చు.జగన్ కు దోచుకోవడం హత్యలు చేయడం పెద్ద విషయం కాదు.సియం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పై జగన్ కించపరిచేలా మాట్లాడుతున్నారు.అనవసరంగా రాజకీయాల్లోకి తీసుకొస్తున్నారు..పేర్ని నాని ప్రజల బియ్యం దోచుకున్న దొంగని బుద్ధ వెంకన్న ఆరోపించారు..సీఎం చంద్రబాబు, లోకేష్ పై వ్యంగంగా మాట్లాడుతున్నారు. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు లేని పక్షంలో తగిన బుద్ధి చెప్తామన్నారు

## ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

### నగరపాలక సంస్థ కమిషనర్ ధాన్య చంద్ర



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 7 (మనం న్యూస్):** ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఈ సోమవారం కూడా విజయవాడ నగరపాలక సంస్థ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడా నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ కు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గరలోని కార్యాలయంలో సంప్రదించవచ్చని ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని అధికారులందరూ జోనల్ కార్యాలయలలో తో పాటు ప్రధాన కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంటారని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## సీనియర్ నేషనల్ బ్యాట్మెంటన్ ఛాంపియన్ షిప్ లోగో, పోస్టర్ ఆవిష్కరణ



### ఎంపీ కేశినేని శివనాథ్ శాఫ్ చైర్మన్ రవి నాయుడు

**విజయవాడ తూర్పు డిసెంబర్ 7 (మనం న్యూస్)** విజయవాడ హోటల్ ఇంద్రప్రస్థా లో యోనెక్స్ సన్ రైజ్ లోగో, పోస్టర్ ఆవిష్కరించిన ఎంపీ కేశినేని శివనాథ్, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు, ఇంటర్నేషనల్ బ్యాట్మెంటన్ ప్లేయర్ కిడాంబి శ్రీకాంత్, ఏపీ బ్యాట్మెంటన్ అసోసియేషన సెక్రటరీ డాక్టర్ పి.అంకమ్మ చౌదరి యువతలో స్ఫూర్తి నింపేందుకు ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహిస్తుండాలి : ఎంపీ కేశినేని శివనాథ్ రాష్ట్రంలో ఇలాంటి నేషనల్ లెవల్ గేమ్స్ కాంపిటీషన్స్ మరెన్నో జరగాలని కోరుకుంటున్నాము రాష్ట్రంలో నలుమూలల క్రీడాపోటీలు నిర్వహించేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు శాప్ తో కలిసి ఏసీఏ తరుపున అన్ని క్రీడలను ప్రోత్సహించే విధంగా కృషి చేస్తాము ఏసీఏ తరుపున మంగళగిరి క్రికెట్ స్టేడియం తో పాటు, ఇంకొన్ని స్టేడియాల్లో అన్ని క్రీడలను ప్రోత్సహించే విధంగా బాడీలు ఏర్పాటు చేస్తాము క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించటంలో సీఎం చంద్రబాబు ముందుంటారు : అనిమిని రవి నాయుడు బ్యాట్మెంటన్ అంటే తెలుగువారు అనే గుర్తింపు రావటానికికారణం సీఎం చంద్రబాబు విజయవాడ లో డిసెంబర్ 22 నుంచి 28 వరకు యోనెక్స్ -సన్ రైజ్ 87వ సీనియర్ నేషనల్ బ్యాట్మెంటన్ ఛాంపియన్ షిప్

## విజయవాడ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో వార్ రూమ్ ను ప్రారంభించిన బిజెపి ఎపి అధ్యక్షుడు




**విజయవాడ సెంట్రల్ డిసెంబర్ 7 (మనం న్యూస్)** వాజ్పేయి శతజయంతి కార్యక్రమాల కోఆర్డినేషన్ కు ఒక వార్ రూమ్ ను ప్రారంభించాం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఈ నెల 11 న ధర్మవరంలో బహిరంగ సభ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర ప్రారంభమవుతోందిని కార్యక్రమానికి మధ్యప్రదేశ్ సీఎం మోహన్ సింగ్, శివరాజ్ సింగ్ చౌహాన్ లను మొదటి రోజు ఆహ్వానించాం వాజ్పేయి స్మృతివనం నిర్మిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారుకుటమి పాలనకు అటల్ బిహారీ వాజపేయి ఒక నిదర్శనంగా ఉంటారు రాష్ట్రంలో అభివృద్ధి కి వాజ్పేయి ఆద్యుడు వాజ్పేయి శతజయంతి సందర్భగా ఆయన విగ్రహాలు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేస్తాంఏపీ ఫార్మా, ఐటీ హబ్ గా మారబోతోంది రాష్ట్రం పురోగతి చెందడానికి, దేశంలోనే ప్రధమ స్దానానికి రావడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పని చేస్తున్నాయి రాయలసీమను ఒక పవర్ హౌస్ గా అభివృద్ధి చేయనున్నారు టెలికాం అత్యంత చౌకగా ఉండటానికి కారణం వాజ్పేయి ఈ నెల 25 న అమరావతి లో బహిరంగ సభ ద్వారా యాత్ర ముగుస్తోంది వార్ రూమ్ ప్రారంభోత్సవం లో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,యాత్ర కన్వీనర్ నాగోతు రమేష్ నాయుడు, ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు అడ్డూరి శ్రీ రాం, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి లు సాధినేని యామిని శర్మ, షేక్ బాజీ, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నాగలక్ష్మి, ఓబిసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపి శ్రీ నివాస్, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ బాషా,ఇస్కాసునీల్ తదితరులు పాల్గొన్నారు బస్సు యాత్ర కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కమిటీ.యాత్ర రాష్ట్ర కన్వీనర్.నాగోతు రమేష్ నాయుడు వార్ రూమ్ ఇంఛార్జి కిలారిదిలీప్.సభ్యులుగా బిత్రాశివనారాయణ, యామిని శర్మ, ముప్పల వెంకట సుబ్బయ్య,పోతినబీసే కంఠేశ్వరరావు,కమిటీలు మరియు సభ్యుల జాబితా 1. రూట్ మరియు ప్లానింగ్ కమిటీసన్నారెడ్డి ధయాకర్ రెడ్డి కేతినేని సురేంద్ర మోహన్2. ప్రచారం మరియు ఫ్లెక్సీలు కమిటీ డా. అశోక్ రాజు సందిరెడ్డి శ్రీనివాస్ గోపి శ్రీనివాస్ రొంగాల 3. స్టేజ్ మెయింటెనెన్స్ కమిటీ విట్ట రమేశ్4. ఎన్డీఏ కో ఆర్డినేషన్ (ఉత్తరాంధ్ర నుండి గోదావరి జోన్ వరకు)ˇల్లూరి జయప్రకాశ్ 5. ఎన్డీఏ కో ఆర్డినేషన్ (కోస్తా ఆంధ్ర నుండి రాయలసీమ జోన్ వరకు) పాతూరి నాగభూషణం 6. పూర్వ సిద్ధత (ప్రీవియస్ ప్రేపరషన్) కమిటీ సురేశ్ పనతాల బొమ్ములదత్తు కోడూరి లక్ష్మీనారాయణ అకుల శ్రీధర్ 7. ఫైనాన్స్ కమిటీ కందుకూరి సత్యనారాయణ 8. ట్రాన్స్పోర్ట్ కమిటీ అకుల శ్రీధర్ వినయ్ 9. గెస్ట్స్ కో ఆర్డినేషన్ కమిటీ కిలారి దిలీప్ శరణాల మాలతి రాణి దీపిక అరుగుమల్లా 10. పాంప్లెట్స్ మరియు ప్రింట్స్ కమిటీ మట్ట ప్రసాద్ కె. రఘు వంశీ 11. మీడియా / సోషల్ మీడియా కమిటీ కేశవ్ కాంత్ మిట్ట వంశీ కృష్ణ 12. ఎగ్జిబిషన్ ఇన్-చార్జ్ మట్ట ప్రసాద్ సలగ్రామ లక్ష్మీ ప్రసన్న.

## ముగిసిన ఏపీ ఎన్జీఓ చల్లపల్లి యూనిట్ అధ్యక్షుని ఎన్నిక



**చల్లపల్లి:డిసెంబర్ 7,మనం న్యూస్:** ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ చల్లపల్లి యూనిట్ నూతన అధ్యక్షునిగా చల్లపల్లి పంచాయతీ ఈఓ పేర్ని వెంకట మాధవేంద్రరావు ఎన్నికయ్యారు. ఆదివారం చల్లపల్లి ఎంపీడీఓ కార్యాలయం హాలులో నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. నూతన అధ్యక్షునిగా మాధవేంద్రరావు, కార్యదర్శిగా సీహెచ్.వీ.డీ ప్రసాదరావు, అసోసియేట్ అధ్యక్షునిగా పీ.బ్రహ్మానందబాబు, ఉపాధ్యక్షులుగా జీవీ రమణ, ఎం.రాజకుమారి, వై.శాంసన్ బాబు, సంయుక్త కార్యదర్శులుగా జీ.రాంబాబు, ఏ.శ్రీనివాసరావు, అబ్దుల్ వాజీద్, వై.శివ నాగలక్ష్మి, కోశాధికారిగా కే.రామ కోటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చల్లపల్లి యూనిట్ వ్యవస్థాపక అధ్యక్షులు, సీనియర్ నాయకులు తోట సుధాకరరావు పర్యవేక్షణలో ఎన్నికల అధికారి బీ.రాజేంద్ర కుమార్, సహాయ ఎన్నికల అధికారి శిర్విశెట్టి సురేష్ ఈ ఎన్నికలు నిర్వహించారు. అనంతరం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆకూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఏ.వెంకటేశ్వరరావు, జిల్లా పంచాయతీ ఏఓ సీతారామయ్య, పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ నూతన కార్యవర్గమును ఘనంగా సత్కరించారు. జిల్లా కౌన్సిల్ సభ్యులుగా.. అసోసియేషన్ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా యార్లగడ్డ పంచాయతీ ఈఓ చెరుకూరి శ్రీనివాసరావు, వెలువోలు ద్రాక్షాయణి, వెంకటేశ్వర్లు, వీఆర్ఓలు ఓగిరాల నాగ మల్లేశ్వరరావు, తూము శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఈసీ సభ్యులుగా.. చల్లపల్లి యూనిట్ ఈసీ సభ్యులుగా కళ్లేపల్లి రవి అంకినీడు, పూషడపు విష్ణు, వేమూరి లావణ్య, వై.నాగలక్ష్మి, ఎస్.నాగలక్ష్మి ఎన్నికయ్యారు.

## పరకామణి దొంగతనం చిన్న నేరమా..



**మచిలీపట్నం, డిసెంబర్ 7మనం న్యూస్.**జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దొంగతనం నేరం కాదన్నట్టుగా మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి నిజస్వరూపం బయట పెట్టుకున్నారని తండ్రిని అడ్డం పెట్టుకొని కోట్ల రూపాయలు దోచేశారని ప్రజలు ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ముఖ్యమంత్రి పీఠానికి కళంకం తెచ్చారని ఇటువంటి వ్యక్తి అధికారంలో ఉంటే దొంగలకు,గంజాయి, రౌడీలకు హత్యా నేర అసాంఘిక శక్తులకు లైసెన్సులు మంజూరు చేసిన ఆశ్చర్యపోవల్సిన అవసరం లేదని అందుకే శ్రీవారు జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పారని గడ్డం రాజు తెలిపారు.

# షార్కి హాస్టల్ బాలికలకు క్రిస్మస్ కానుకగా నూతన వస్త్రాల పంపిణీ




**మచిలీపట్నం, డిసెంబర్ 7: (మనం న్యూస్):** క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో షార్కి హాస్టల్ బాలికలకు నూతన వస్త్రాల పంపిణీ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. హాస్టల్లో నివసిస్తున్న 75 మందికి పైగా బాలికలకు ఈ క్రిస్మస్ కానుక అందజేశారు.భారత సైన్యంలో, బెల్ సంస్థలో సేవలందించి పదవీ విరమణ చేసిన శ్రీ టీ. మాణిక్యాలరావు, శ్రీమతి వినయకుమారి దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి బాలికలకు స్వయంగా నూతన వస్త్రాలు అందించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి ఆశాలత, ఆసుపత్రి సిబ్బంది స్వర్ణలత, రజనీ, స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా షార్కి హాస్టల్ వార్డెన్ మార్టిన్, మణి మాట్లాడుతూ, మాణిక్యాలరావు దంపతులు చూపిన సేవాభావం అభినందనీయమని పేర్కొన్నారు. నూతన వస్త్రాలు అందుకున్న బాలికలు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు.

# భవాని దీక్షల విరమణ పనులు పరిశీలించిన దుర్గ గుడి ఈవో

### భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు.



**విజయవాడ, ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 7 (మనం న్యూస్):** భవానీ దీక్ష విరమణ కు సంబంధించిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని దుర్గగుడి ఈవో శీనా నాయక్ ఆదేశించారు. విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై జరగనున్న భవానీ దీక్ష విరమణ ఉత్సవాల ఏర్పాట్లపై దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈ.ఓ) వి.కె. శీనా నాయక ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ట్రస్ట్ బోర్డు సభ్యులు అవ్వారు శ్రీనివాసరావు, పెనుమత్స రాఘవరాజు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-2 రాంబాబు, డి.ఈ.లు రవీంద్ర, అశోక్ ఇతర ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం వీరితో కలిసి ఈవో శీనా నాయక్ భవానీ దీక్షల పనులు, క్యూ లైన్లు, స్నాన ఘట్టాలు, ప్రసాదం తయారీ కేంద్రాలు, అన్నదానం ఏర్పాట్లు, హోమ గుండాలు, ఇరుముడి సమర్పణ పాయింట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులన్నీ నిర్ణీత సమయం కంటే ముందే, అత్యంత పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. పనులలో ఏమాత్రం అలసత్వం వహించినా లేదా నాణ్యత విషయంలో రాజీపడినా సంబంధిత ఉద్యోగులు, కాంట్రాక్టర్లపై తీవ్రమైన చర్యలు తీసుకుంటామని ఈ.ఓ. స్పష్టం చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, పారదర్శకంగా, విజయవంతంగా ఉత్సవాలు నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. భవానీ భక్తులు దేవస్థానం వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఆదివారం దుర్గ గుడికి పోటెత్తిన భక్తులు



### విఐపి దర్శనాలు రద్దు

### సామాన్య భక్తులకే తొలి ప్రాధాన్యత ఇచ్చిన ఈవో

**విజయవాడ ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 07 ( మనం న్యూస్):** వృద్ధులు 'దివ్యాంగులు కోసం దుర్గగుడి ఈవో శీనా నాయక్ ప్రత్యేక దర్శన ఏర్పాట్లను చేశారు. ఆదివారం రోజున ఇంద్రకీలాద్రి దుర్గా దేవస్థానంలో భక్తుల రద్దీ సాధారణంగా కంటే ఎక్కువగా ఉంది. ఈ రద్దీని నియంత్రించడానికి దేవస్థానం అధికారులు కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. దేవస్థానం కార్యనిర్వాహక అధికారి స్వయంగా రంగంలోకి దిగి భక్తుల రద్దీని, క్యూ లైన్లను పర్యవేక్షించి క్రమ బద్ధీకరించారు. మధ్యాహ్నం మహా నివేదన అనంతరం సుమారు 3 గంటల పాటు భక్తుల సౌకర్యార్థం అన్ని వీఐపీ దర్శనాలను రద్దు చేశారు. అంతరాలయ దర్శనం నిలుపుదల మధ్యాహ్నం 12:30 నుండి 2:45 గంటల వరకు అంతరాలయ దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేశారు. రూ.500/- దర్శన టిక్కెట్ల రద్దు: అలాగే, రూ.500/- ప్రత్యేక దర్శన టిక్కెట్లను కూడా రద్దు చేయడం జరిగింది. అధికారుల ఈ చర్యల కారణంగా మధ్యాహ్నం 2:45 గంటల తర్వాత భక్తుల రద్దీ అదుపులోకి వచ్చి, దర్శనాలు సాధారణ స్థితికి చేరుకున్నాయి . భక్తులు సహకరించాలని దేవస్థానం అధికారులు కోరారు.

# సభ్యుల బలోపేతం సమస్యల పరిష్కారానికి మార్గం

### యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర బొప్పరాజు వెంకటేశ్వర్లు, పలి సెట్టి దామోదరరావు



**విజయవాడ సెంట్రల్, డిసెంబర్ 07 (మనం న్యూస్):** జిల్లా స్థాయిలో సభ్యుల బలోపేతం కావడం ద్వారా సమస్యల పరిష్కారానికి బలం చేకూరుతుందని ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, పలి సెట్టి దామోదరరావు పిలుపునిచ్చారు. ఆదివారం విజయవాడలోని రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ భవన్ సమావేశ మందిరంలో సమగ్ర శిక్ష వర్క్, ఆర్ట్, వ్యాయామ ఉపాధ్యాయుల యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు సైకం శివకుమారి రెడ్డి అధ్యక్షతన జరిగింది. మండల, జిల్లా స్థాయిల నుండి సభ్యత్వ నమోదు చేయడం ద్వారా అభివృద్ధి చెంది, జిల్లా రాష్ట్ర స్థాయి సమావేశాలు కార్యక్రమాలు చేపట్టడానికి దోహదపడుతుందని వారు అన్నారు. ఇందుకు జిల్లా రాష్ట్ర నాయకత్వాలు కృషి చేయవలసిన అవసరం ఉందని సభ్యుల సమిష్టి బాధ్యత ఐక్యత ద్వారా సంఘం పురోగతి, అభివృద్ధి సాధించడం జరుగుతుందన్నారు. సంఘానికి, నాయకత్వానికి అండదంట సభ్యుల బలమేనని రాష్ట్రంలో సమగ్ర శిక్ష విభాగంలో పనిచేస్తున్న వర్క్, ఆర్ట్ వ్యాయామ ఉపాధ్యాయుల యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో జిల్లా శాఖలు ఏర్పాటు కావడం బలమైన సంఘముగా ఎదగడం అభినందనీయం అన్నారు. మరింత ఐక్యతతో మీ సమస్యల సాధన కోసం ఉమ్మడి కృషి చేసి మీ ఉద్యోగ పరమైన సమస్యలు సాధించుకోవడంలో కృషి చేయడం ద్వారా ఇతర సంఘాలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివకుమారి రెడ్డి, భాగవతుల శంకరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో బలమైన సంఘంగా ఉన్న మనం జిల్లాల స్థాయిలో బలహీనంగా ఉన్న సంఘాలను బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని కృషిచేయాలని జిల్లా నాయకత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు ఎం. వెంకటరమణ, జి. కామేశ్వరరావు కార్యదర్శులు ప్రభాకరరావు, పద్మ, రాజశేఖర్ రాష్ట్రంలోని జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రధాన బాధ్యులు పాల్గొన్నారు.

# యధావిధిగా పిజిఆర్ఎస్ కార్యక్రమం



**మచిలీపట్నం: డిసెంబర్ 07, మనం న్యూస్:** ఈ నెల 8వ తేదీ కలెక్టరేట్ సమావేశ మందిరంలో మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు.ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు.ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక- కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చన్నారు. మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చన్నారు. అలాగే అర్జీదారులు meekosam.ap.gov.in వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కలెక్టర్ తెలిపారు.

# 48 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ



**మచిలీపట్నం, డిసెంబర్ 7మనం న్యూస్:** కష్ణా జిల్లా సంయుక్త కలెక్టర్ జిల్లాలో ఖరీఫ్ 2025-26 సీజనుకు గాను ధాన్యము సేకరణ చేయుటకు 287 రైతు సేవ కేంద్రములు ఏర్పాటు చేయటం జరిగినదన్నారు.కష్ణా జిల్లాలో గత సంవత్సరం ఈ రోజుకి 1,82,405 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేయగా ఈ సంవత్సరం 2,46,473 మెట్రిక్ టన్నుల ధాన్యమును 29,668 మంది రైతుల వద్ద నుండి సేకరణ చేసి 502.50 కోట్ల రూపాయలు రైతుల 48 గంటలలో రైతుల ఆధార్ కు అనుసంధానం అయిన రైతు బ్యాంక్ ఖాతాలో నేరుగా జమచేయటం జరిగినది. రైతుల వద్ద నుండి ధాన్యము సేకరణ చేయుటకు నేటి వరకు 72,98,622 గోనె సంచులు జిల్లాలోని రైతు సేవ కేంద్రముల వద్ద రైతులకు అందుబాటులో ఉంచటం జరిగినది. జిల్లాలోని ధాన్యమును మిల్లులకు తరలించుటకు 4,199 వాహనములను అందుబాటులో ఉంచటం జరిగినది. రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయుటకు జిల్లా, డివిజన్, మండల మరియు గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి వారితో నిరంతరం సమీక్షలు నిర్వహించడంతో పాటుగా క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పర్యటించి ధాన్యం సేకరణ లో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకొనుటకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఈ ఖరీఫ్ సీజనులో కనీస మద్దతు ధర (ఖ్కి) ప్రతి క్వింటాల్ ధాన్యముకు సాధారణ రకం రూ.2,369/- చొప్పున మరియు గ్రేడ్- ఏ రకానికి రూ.2,389/- చొప్పున ప్రతి రైతునకు పూర్తి పారదర్శకంగా నేరుగా వారి బ్యాంకు అక్కౌంట్ కు ఆధార్ నెంబరు ఆధారముతో జమ చేయడం జరుగును అని తెలియజేయడమైనది. వాతావరణము అనుకూలముగా ఉన్నందున జిల్లాలోని రైతులందరూ పరిపక్వం లేని ధాన్యమును ఎట్టి పరిస్థితులలో కోతలు కోయరాదని మరియు పరిపక్వము చెందిన ధాన్యమును పూర్తిగా ప్రభుత్వము నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఆరబెట్టుకుని శుద్ధి చేసుకుని రైతు సేవా కేంద్రము ద్వారా విక్రయించి కేంద్ర ప్రభుత్వము వారు నిర్దేశించిన కనీస మద్దతు ధర పొందవలసిందిగా కోరడమైనదన్నారు. మద్దతు ధర పొందుటకు పాటించవలసిన నాణ్యతా ప్రమాణాలు నాణ్యతా ప్రమాణాలు 3. ఎ) స్వర్థి సనార్థాలు మట్టి పెల్లలు మొంక గ్చటట్చ ర్చిజ్చ జ్చ్చుజ్చ కష్ణా జిల్లాలోని రైతులకు ధాన్యము విక్రయించుటలో ఎటువంటి సలహాలు మరియు ఫిర్యాదుల కొరకు సంబంధిత రైతు సేవ కేంద్రము సిబ్బందిని, మండల మరియు డివిజన్ స్థాయి అధికారులను సంప్రదించవలెనని తెలిపారు.

# నేడే బాల చైతన్య స్ఫూర్తి క్రీడా పోటీల ప్రారంభం

### బాల చైతన్య స్ఫూర్తి క్రీడల ఏర్పాట్లను పరిశీలించిన శాసనసభ్యులు

**జగ్గయ్యపేట డిసెంబర్ 7 మనం న్యూస్:** 14వ బాల చైతన్య స్ఫూర్తి క్రీడా ఉత్సవాలు సోమవారం ఉదయం ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆదివారం జగ్గయ్యపేటలో ని జే వి జే జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ హై స్కూల్లో జరుగుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య స్వయంగా పరిశీలించారు. సోమవారం ఉదయం 10:30 గంటలకు ఈ క్రీడా పోటీలు ప్రారంభం కానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ బ్రహ్మశ్రీ గెంటెల వెంకటరమణ (గురుదేవుల) స్ఫూర్తితో 13 సంవత్సరాల క్రితం ప్రారంభమైన బాల చైతన్య స్ఫూర్తి క్రీడలు ఈసారి మరింత విస్తృతంగా, ఉత్సాహభరితంగా నిర్వహించ నున్నట్లు తెలిపారు. క్రీడల ద్వారా పిల్లల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నాయకత్వ నైపుణ్యం, పోటీ భావన పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ క్రీడా ఉత్సవాల్లో పాల్గొని, పిల్లలకు మరింత ప్రోత్సాహం అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా, డి సి కెనాల్ వైస్ చైర్మన్ మన్నె నారాయణరావు, పి డి ఎం. శ్రీనివాసరావు, వివిధ పాఠశాలల పీ ఈ టీ లు తదితరులు పాల్గొన్నారు.



## సంగమం రోడ్డులో గంజాయి రవాణా ఐదుగురు అరెస్ట్

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 7, (మనం న్యూస్):** ఇబ్రహీంపట్నం గ్రామపరిధి పవిత్ర సంగమం రోడ్డులో ఆదివారం నాడు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ డబ్ల్యూ.ఎస్.ఐ. సత్యవతి నేతృత్వంలోని పోలీసు బృందం పెట్రోలింగ్ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు బైక్ పై, మరి ముగ్గురు వ్యక్తులు వారి వద్ద కూర్చుని ఉండగా పోలీసులు దగ్గరపడగానే పారిపోవడానికి ప్రయత్నించారు. అయితే సిబ్బంది వెంటాడి వారిని పట్టుకున్నారు. వారి వద్ద జరిపిన తనిఖీలో 900 గ్రాముల గంజాయి లభించింది. పట్టుబడిన వ్యక్తులు కంచర్ల భార్గవ్ కృష్ణ, బత్తుల మహేష్, తంగిరాల చైతన్యకుమార్, వల్లబోయిన నరసింహస్వామి, సయ్యద్ ఖాజా మొహిముద్దీన్ అని పోలీసులు గుర్తించారు.గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.




## గుంటుపల్లిలో నిర్మాణ ప్రదేశంలో ప్రమాదం వాచ్మన్ దుర్మరణం

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 7, (మనం న్యూస్):** ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న అపార్ట్మెంట్ ప్రాంగణంలో జరిగిన ప్రమాదంలో వాచ్మన్ మృతి చెందిన సంఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది.నందిగామ మండలం పల్లగిరి గ్రామానికి చెందిన ఇనపనూరి మరియదాసు (45) ప్రమాదవశాత్తూ నాలుగో అంతస్తు నుంచి కిందపడిపోవడంతో ప్రాణాలు కోల్పోయాడు.వివరాల్లోకి వెళితే, మరియదాసు ఆయన భార్య రత్నకుమారి జీవనోపాధి కోసం ఆరు నెలల క్రితం గుంటుపల్లికి వచ్చి, అక్కడ నిర్మాణంలో ఉన్న ఒక అపార్ట్మెంట్లో వాచ్మన్గా పనిచేస్తున్నారు. శనివారం ఉదయం సుమారు 7 గంటల సమయంలో నాలుగో అంతస్తులో వాటరింగ్ పనులు చేస్తుండగా ఆయన కాళ్లు జారి కిందపడినట్లు పోలీసులు తెలిపారు.తీవ్రంగా గాయపడిన మరియదాసును అక్కడి కార్మికులు వెంటనే భవాని హాస్పిటల్కు తరలించి చికిత్స అందించారు. అయితే తీవ్ర గాయాల కారణంగా ఆదివారం నాడు మరణించినట్లు వైద్యులు తెలిపారు.ఈ ఘటనపై రత్నకుమారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిర్మాణ ప్రదేశాల్లో భద్రతా చర్యల లోపం ఇలాంటి ప్రమాదాలకు దారితీస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.




## శబరిమలై బయలుదేరి వెళ్లిన అయ్యప్ప స్వామి భక్తులు

**మంగళగిరి, డిసెంబర్ 07 (మనం న్యూస్)** అయ్యప్ప స్వామి మాల ధరించి 41 రోజులు పర్తి చేసుకున్న ఎర్రబాలెం గ్రామానికి చెందిన అయ్యప్ప స్వామి భక్తులు ఆదివారం కేరళ రాష్ట్రంలోని శబరిమలై కు బయలుదేరి వెళ్లారు. తొలుత నవులూరులోని అయ్యప్ప స్వామి గుడి నందు స్వాములు ఇరుముళ్ళు కట్టించుకున్నారు. అనంతరం శబరిమలై బయలుదేరారు. అక్కడ ఇరుముళ్ళు సమర్పించనున్నారు. శబరిమలై బయలుదేరి వెళ్లిన వారిలో భారత్ టుడే మంగళగిరి నియోజకవర్గ రిపోర్టర్ ఆరేపల్లి తేజ మణికంఠ (ఏటీఎం), జింత గోపి, దానబోయిన మహేష్, దానబోయిన సాయి కుమార్, పంది షణ్ముఖ, తలారి కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు. నవులూరులోనూ ఇరుముళ్లను సమర్పించవచ్చు రాజధాని అమరావతిలో ఉన్న నవులూరు గ్రామంలో నిర్మితమైన అయ్యప్ప స్వామి గుడి నందు రూ. ఏకశిలతో 20 లక్షల ఖర్చుతో 18 పడిమెట్లను నిర్మించారు. ఈ గుడి నందు కూడా అయ్యప్ప స్వాములు ఇరుముళ్లను సమర్పించవచ్చునని ధర్మకర్త బాబురావు తెలియజేశారు.



## విజయవాడలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు







**విజయవాడ సెంట్రల్, డిసెంబర్ 07 (మనం న్యూస్):** ఇండియన్ బేతేల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో వాంబే కాలనీ డిస్నీ ల్యాండ్ నొద్ద ఎ1 ఫర్నిచర్ వర్క్స్ సెంటర్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది, ఈ వేడుకలో దైవజనులు కె వై రాజు (ఇండియన్ బేతేల్ మినిస్ట్రీస్ ఫౌండర్) క్రీస్తు జనన సందేశం అందించారు. ఈ కార్యక్రమములో దైవజనుల కుటుంబము (కె ఎస్ రాణి , విలియం కేరి ) కార్యక్రమం నిర్వాహకులు సహోదరులు అహరోను ఆమోసు, ఇతర సంఘ సభ్యులు మరియు చుట్టు ప్రక్కల నుండి అనేక ప్రజలు హాజరయ్యారు. దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు, ఈయన ప్రభువైన యేసు క్రీస్తు అనే అంశం పైన ఆయన ప్రసంగించారు. విజయవాడ అజిత్ సింగ్ నగర్ ఆదివారం సాయంత్రం డిస్నీల్యాండ్లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## ఎన్టీఆర్ జిల్లాలో ఎస్సైల బదిలీలు..

**విజయవాడ, డిసెంబర్ 07 (మనం న్యూస్):** విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎస్సైలు, మహిళా ఎస్సైలు, ప్రొబేషన్ ఎస్సైల బదిలీలు చేపట్టారు. శనివారం రాత్రి ఈ మేరకు కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. పరిపాలనా కారణాలతో మొత్తం 59 మంది ఎస్సైలకు కొత్త పోస్టింగ్లు ఇచ్చారు. విజయవాడ నగరంలోనే కాకుండా తిరువూరు, నందిగామ, మాచవరం, కంచికచర్ల, మైలవరం, చిల్లకల్లు, అజిత్సింగ్నగర్, గవర్నర్పేట, గుణదల, పటమట, ఇబ్రహీంపట్నం, క్రిష్ణలంక తదితర పోలీస్ స్టేషన్లకు బదిలీలు జరిగాయి. కొందరు ఎస్సైలను ట్రాఫిక్, సైబర్క్రైమ్, టాస్కోర్స్, ఉమెన్ పోలీస్ స్టేషన్లకు నియమించారు. ప్రస్తుతం శిక్షణలో ఉన్న ప్రొబేషన్ ఎస్సైలకు కూడా స్టేషన్ స్థాయిలో పోస్టింగ్లు ఇచ్చారు. బదిలీ అయిన ఎస్సైలను తక్షణమే రిలీవ్ చేసి, కొత్త విధుల్లో చేరేలా సంబంధిత ఏసీపీలు, సీఐలు, ఎస్హెచ్వోలు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు.

## వడియరాజుల సేవా సమితి -కువైట్ కి బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డు



### ప్రెస్ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో అవార్డు ప్రధానం.

**విజయవాడ, డిసెంబర్ 07 (మనం న్యూస్):** లోకసమస్త హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇంటర్నేషనల్ లిబరేషన్ సంస్థ ఫౌండర్ మరియు జాతీయ చైర్మన్ జి.పి.నరసింహులు ఆదేశాల మేరకు ఘనంగా ముందస్తు ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ వేడుక నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో సమాజ సేవకులను గుర్తించి బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు ఇవ్వడంలో భాగంగా వడియరాజుల సేవా సమితి కువైట్ సభ్యులు గల్ఫ్ దేశం అయినటువంటి కువైట్ లో ప్రమాదవశాత్తు మరణించిన వారికి తక్కువ సమయంలోనే బాడీ ఇండియా కి పంపించేందుకు సంబంధించిన పేపర్ వర్క్ ని తక్కువ ఖర్చుతో సహాయ సహకారాలు అందించడంలో ముందు ఉంటుంది అని,అంతే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా పేదవారు ఎవరైనా ప్రమాదానికి గురి అయి వారి దృష్టికి తీసుకువచ్చినట్లయితే వారి శక్తి మేర సహాయ సహకారాలు అందిస్తూ సమాజ సేవ చేస్తుండడంతో వారి సేవలు గుర్తించిన లోకాసమస్త హ్యూమన్ రైట్స్ సంస్థ బెస్ట్ సోషల్ అవార్డుతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో కడప జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ ఆఫీసర్ వేంపల్లి భాస్కర్,అడ్వకేట్ దాసు, లోకాసమస్త హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పి.శంకర్, రాయలసీమ జిల్లాల వర్కింగ్ చైర్మన్ ఋషింగప్ప,కడప జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబెర్ చల్లా పెంచలయ్య, జమ్మలమడుగు నియోజకవర్గ సభ్యులు రెహమాన్ చాంద్ భాష, అన్వర్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## సంగీతం సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుంది

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పర్యాటక రంగాన్ని ప్రోత్సహిస్తున్నాయి.

### కేంద్ర పర్యాటక శాఖ అడిషనల్ డైరెక్టర్ జనరల్ వెంకట రామన్ హెగ్డే.



**విజయవాడ సెంట్రల్, డిసెంబర్ 07 (మనం న్యూస్):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పర్యాటక రంగం పురోభివృద్ధికి ఊతమివ్వడం యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగవకాశాలు పొందే వీలు ఏర్పడుతుందని కేంద్ర పర్యాటక శాఖ అడిషనల్ డైరెక్టర్ జనరల్ వెంకట్రామన్ హెగ్డే తెలిపారు. స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ఆదివారం రెండో రోజు నిర్వహించిన కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ గౌరవ సయ్యద్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర పర్యాటక శాఖ అడిషనల్ డైరెక్టర్ జనరల్ వెంకట్రామన్ హెగ్డే మాట్లాడుతూ రెండు రోజులపాటు నిర్వహించిన కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమంలో ఎంతోమంది ప్రముఖ కళాకారులు ఇచ్చిన ప్రదర్శనలకు ప్రజల నుంచి ఎంతో సహకారం లభించిందన్నారు. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ ఇప్పటివరకు ఐదు ఈవెంట్లను నిర్వహించగా అందులో మైసూర్లో రెండు, విజయవాడలో జరుగుతున్న ఈ కార్యక్రమం మూడవది అన్నారు. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సంగీత నాటక అకాడమీ, స్థానిక సంస్థల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడంలో భాగంగా మెడికల్ టూరిజం, బిజినెస్ టూరిజం, ఇటీవల హెరిటేజ్ అండ్ కల్చర్ తోపాటు రిలీజియస్ టూరిజం వంటి వివిధ రంగాలలో పర్యాటకాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. సాంస్కృతిక పర్యాటకాన్ని ప్రోత్సహించడం ద్వారా ప్రజల మధ్య సంబంధాలు పెరుగుతాయన్నారు. ఉదాహరణకు సంగీత కళాకారులు విదేశాల్లో ప్రదర్శనలు ఇచ్చినప్పుడు, అది గురు-శిష్య సంబంధాలను పెంచటంతోపాటు, విదేశీయులు భారతదేశానికి వచ్చి ఇక్కడ బస చేసి నగదు ఖర్చు చేయడం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం వస్తుందన్నారు. గత సంవత్సరంలో సుమారు 1 కోటి మంది విదేశీయులు భారతదేశాన్ని సందర్శించటం వల్ల 2.93 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. కృష్ణవేణి సంగీత నిరంజనం కార్యక్రమానికి కేరళ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్లోని వివిధ ప్రాంతాల నుండి కళాకారులు వచ్చి ప్రదర్శనలు ఇచ్చారన్నారు. కేంద్ర పర్యాటక శాఖ సంచాలకులు (సౌత్) ఆర్. వెంకటేశన్ మాట్లాడుతూ కృష్ణవేణి సంగీత నిరంజనం యొక్క మూడవ ఎడిషన్ ముగింపు కార్యక్రమానికి స్వాగతం పలకడం ఆనందంగా ఉందన్నారు. భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడడంలో టూరిజం శాఖ నిబద్ధతను ప్రతిబింబించడమే కాక, మన సాంప్రదాయ సంస్కృతి విలువను గుర్తించడానికి కళాకారులు, సంస్థలు మరియు యువతను కూడా ప్రోత్సహిస్తుందన్నారు. జాతీయ సాంస్కృతిక మైలురాయిగా దీని గుర్తింపును బలోపేతం చేసింది. పవిత్రమైన కృష్ణా నది, కనకదుర్గాదేవి దివ్య ఉనికితో ఆశీర్వదించబడిన విజయవాడ నగరం కేవలం ఈ ఉత్సవానికి ఆతిథ్యం ఇవ్వడమే కాదు, ఇది ఈ నగరానికి గుండె చప్పుడు అని అన్నారు. ఈ నగర చరిత్ర, ఆధ్యాత్మికత, శక్తి, కళాత్మక వారసత్వం ఇలాంటి ఉత్సవాల వేడుకకు పరిపూర్ణ కేంద్రంగా మార్చాయన్నారు. సంగీతం,నృత్యం, కథాకథనం, హస్తకళలు ఇవన్నీ సంస్కృతి యొక్క జీవన స్వరాలన్నారు. ఈ ఉత్సవాన్ని ఆంధ్రప్రదేశ్ పర్యాటక వార్షిక ఉత్సవాల క్యాలెండర్లో అధికారికంగా చేర్చినందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా, సంగీత ఉత్సవాలు గమ్యస్థాన బ్రాండింగ్, పర్యాటక అభివృద్ధిలో ఒక పరివర్తనాత్మక పాత్ర పోషిస్తాయని, జీవనోపాధిని సృష్టించి, సాంస్కృతిక జ్ఞాపక శక్తిని రూపొందిస్తాయన్నారు. ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమాలు విజయవాడలో ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంతం పర్యాటకంగా ఎంతో అభివృద్ధిని సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర్నర్ గౌరవ సయ్యద్ అబ్దుల్ నజీర్ రావడం దీనికి మరింత గుర్తింపు ను ఇస్తుందన్నారు. సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లిఖార్జునరావు కర్ణాటక సంగీతంపై చిత్రించిన పెయింటింగ్స్ ను గౌరవ గవర్నర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్టార్ హోటల్స్ అసోసియేషన్(ఆశా) అధ్యక్షులు రామిశెట్టి వీరా స్వామి, సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జునరావు, ప్రముఖ సంగీత విద్వాంసులు మల్లాది రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సేఫ్ రైడింగ్ పై అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

**మీ భద్రత మీ చేతుల్లోనే ఉంది. ట్రాఫిక్ నియమాలు మన కోసం - మన ప్రాణాల కోసం.**




**విజయవాడ సెంట్రల్, డిసెంబర్ 07 (మనం న్యూస్)** విజయవాడ నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ డి.సి.పి. షీరిన్ బేగం ఐ.పి.ఎస్ ఆధ్వర్యంలో విజయవాడ నగరంలోని ట్రాఫిక్ వారు నగరంలోని వాహనదారులకు సేఫ్ రైడింగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ నేపధ్యంలో నగరంలో బెంజ్ సర్కిల్ పరిసర ప్రాంతాలలో వాహనదారుల్లో భద్రతా చైతన్యం పెంపొందించేందుకు అధికారులు రోడ్లపై ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ ప్రయాణిస్తున్న వాహనదారులను ప్రత్యేకంగా గుర్తించి వారిని అభినందించారు. ఈ క్రమంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించి ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు, ద్విచక్ర వాహనదారులు ప్రయాణించు సమయంలో వెనుక వ్యక్తి కూడా హెల్మెట్ ధరించి ప్రయాణించడం మరియు సీటు బెల్ట్ ధరించి క్రమబద్ధంగా డ్రైవ్ చేస్తున్న కారు డ్రైవర్లు ఇలాంటి బాధ్యతగల వాహనదారులకు థాంక్యూ ఫర్ సేఫ్ రైడింగ్ ,ట్రాపిక్ పోలీస్, విజయవాడ సిటి అనే ట్యాగ్తో కూడిన బెలూన్లు అందజేశారు. ఈ చర్య ప్రజల్లో సురక్షిత ప్రయాణంపై అవగాహన పెంచడమే కాకుండా, ఇతరులకు కూడా మంచి ప్రేరణగా మారింది. ఈ సందర్భంలో డీసీపీ ట్రాఫిక్ శ్రీమతి షేక్ షరీన్ బేగం ఐపీఎస్ గారు మాట్లాడుతూ...హెల్మెట్ ధరించడం ఒక అలవాటు కాదు ఒక రక్షణ కవచం. సీటు బెల్ట్ మీ ప్రాణాలను కాపాడే అతి చిన్న కానీ అతి శక్తివంతమైన పరికరం. అలాగే ప్రజలందరూ తమతో పాటు ప్రయాణించే కుటుంబ సభ్యులు, స్నేహితులు కూడా హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

# దేవాలయాల్లో టెంపుల్ టూరిజం అమలు,ప్రసాదం స్కీమ్ ద్వారా నిధులు ఇవ్వండి

**దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ని కలిసిన జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**



**జగ్గయ్యపేట డిసెంబర్ 7 మనం న్యూస్:** జగ్గయ్యపేట నియోజకవర్గంలోని ప్రధాన ఆలయాలలో టెంపుల్ టూరిజం అమలు మరియు ప్రసాదం స్కీం ద్వారా ప్రధాన దేవాలయాలకు నిధులు మంజూరు చేయాలని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలిసి ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ కోరారు.శనివారం ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జగ్గయ్యపేట నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి సంబంధించిన వినతిపత్రంఅందజేశారు.నియోజకవర్గంలోని 19 దేవాలయాలకు ధూపదీప నైవేద్యాల కోసం అనుమతులు, అలాగే టెంపుల్ టూరిజం మరియు ప్రసాదం స్కీమ్ ద్వారా ప్రధాన దేవాలయాలకు నిధులు మంజూరు చేయాలని కోరారు.నియోజకవర్గంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలైన పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంతిరుమలగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంముక్తేశ్వరపురం శ్రీ కోటిలింగ హరిహర మహాక్షేత్రంవేదాద్రి శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం లకు టెంపుల్ టూరిజం మరియు ప్రసాదం స్కీం ద్వారా నిధులు మంజూరు చేయాలని కోరారు.అదేవిధంగా ఈ నెల 13వ తేదీ వేదాద్రి గుడి ఘాట్ రోడ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలని మంత్రి ని ఆహ్వానించారు.నియోజకవర్గంలోని ఈనాం భూముల సమస్యపై కూడా వివరంగా చర్చించగా, దీనిపై మంత్రివర్యులు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి రానున్న అసెంబ్లీలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వేదాద్రి దేవస్థానం కార్యం నిర్వహణ అధికారి కానూరు సురేష్ బాబు , కెసిపి సిమెంట్ రాంప్రసాద్ పాల్గొన్నారు.

# వన సమారాధనలో ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి దగ్గరుండి భోజనాల ఏర్పాట్లను పరిశీలించిన సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా

**విజయవాడ సెంట్రల్ డిసెంబర్ 7 (మనం న్యూస్):** విజయవాడ ఆదివారం ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో నున్న, వికాస్ కాలేజీ రోడ్డులో ఉన్న ఆయుర్వాన్ రిసార్ట్ నందు తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ కూటమి సెంట్రల్ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలే కాకుండా యావత్తు విజయవాడ నగరంలోని ప్రముఖులు పాల్గొని వన సమారాధన కార్యక్రమం ఆహ్లాదకరమైనటువంటి వాతావరణంలో సాంప్రదాయ పద్ధతిలో, అన్ని రకాలైనటువంటి వంటకాలతో ఈ ఏడాది జరిగినటువంటి తీపి, కబుర్లతో నియోజకవర్గ ప్రజానీకం, కుటుంబాలతో కలిసి సందడి వాతావరణం లో గడపడమే కాకుండా, ప్రత్యేక ఆకర్షణగాసత్యా మ్యూజికల్ ఆర్కెస్ట్రా వారిచే సుమధురమైనటువంటి గీతాలు ఆలపించగా నాయకులు కార్యకర్తలు నృత్యాలు వేసి ఆనంద కేరింతలలో వన సమారాధనను జయప్రదం చేయడం జరిగింది.. ఈ వన సమారాధన కార్యక్రమం బొండా ఉమామహేశ్వరరావు నాయకత్వంలో జరగగా ముఖ్య అతిథులుగావిజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని) నూర్ భాష రాష్ట్ర సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా , టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా సిద్దార్ధ పాల్గొనడం జరిగింది...ఈ సందర్భంగా కేసినేని శివనాథ్ (చిన్ని) , బొండా ఉమా మాట్లాడుతూ :- వన సమారాధన కార్యక్రమం అనేది మన తెలుగువారి సాంప్రదాయాలకు పట్టుకొమ్మని, కార్తీక మాసంలో అన్ని రకాలుగా ఆ మహా శివుని పూజించడంతోపాటు అనుకున్నటువంటి కార్యక్రమాలు నెరవేర్చాలని ప్రతి ఏడాది జరుపుకుంటున్నామని... ఈ ఏడాదిలో నాలుగు వారాలు వివిధ సామాజిక వర్గాల వారు, సంస్థల వారు, స్నేహితులు అందరూ జరుపుకోవడంతో, యావత్ నియోజకవర్గం మొత్తం పాల్గొనాలని ఉద్దేశంతో కార్తీక మాసం పూర్తయినటువంటి తర్వాత ఈరోజు వన సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని... నియోజకవర్గంలో ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరావు నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ఇప్పటికే300 కోట్ల రూపాయలకు పైగా అభివృద్ధి పనులు చేపట్టారని, రాష్ట్రంలోని ఇతర నగరాలలోని వారిని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం వైపు చూసే విధంగా ఆయన చర్యలు ఉంటాయని, సెంట్రల్ నియోజకవర్గంలో 2024 ఎన్నికలలో 78 వేల పైచిలుకు మెజారిటీతో గెలుపొందడం సామాన్యమైనటువంటి విషయం కాదని. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సెంట్రల్ నియోజకవర్గంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని బొండా ఉమా నెరవేరుస్తూ వస్తున్నారు ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ ఆదర్ కన్స్ట్రక్షన్స్ బోర్డు చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వేదికపై ఉన్న పెద్దలు కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో:- టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ ఆదర్ కన్స్ట్రక్షన్స్ బోర్డు చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, కార్పొరేటర్ నెలిబండ్ల బాలస్వామి, బీసీ సెల్ కార్యనిర్వాహణ కార్యదర్శి లుక్కా సాయిరాం గౌడ్, సెంట్రల్ నియోజకవర్గం, మా ఆరట్స్ అధినేతలైన చంటి, బాబీ, రాధా రంగా మిత్రమండలి రాష్ట్ర నాయకులు గాళ్ళ సుబ్రహ్మణ్యం, దాసాంజనేయ స్వామి గుడి చైర్మన్ కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ఘంటా కృష్ణమోహన్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...



# కాలుష్య నియంత్రణ ఒక చెట్ల పెంపకంతోనే సాధ్యం

**ఫల, పుష్ప ప్రదర్శన ను సందర్శించిన ఎంపి సతీమణి కేశినేని జానకి లక్ష్మీ**



**విజయవాడ తూర్పు, డిసెంబర్ 7 (మనం న్యూస్):** రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో విజయవాడ నగరపాలక సంస్థ, అర్బన్ గ్రీనరీ, ఉద్యానవన శాఖ సహకారంతో పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డులోని సిద్ధార్ధ హోటల్ మేనేజ్మెంట్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఫల, పుష్ప ప్రదర్శన-2025 ను విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ సతీమణి కేశినేని జానకి లక్ష్మి ఆదివారం సందర్శించారు . కేశినేని జానకి లక్ష్మి కు సంస్థ నిర్వాహకులు స్వాగతం పలికారు. అలాగే ఈ ప్రదర్శనల శాలలో నిర్వహించిన గ్రాండ్ పేరెంట్స్ అండ్ చిల్డ్రన్స్ ఫ్యాషన్ షోను ఆసక్తిగా తిలకించారు. నేచురల్ ఫార్మింగ్ పద్ధతిలో పండించిన పూలు, పండ్లు, కూరగాయల స్టాల్స్ ను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రదర్శన శాలలో అందుబాటులో వున్న దేశీయ, అంతర్జాతీయ పూలమొక్కలు, పలు రకాల పండ్ల మొక్కలు, గార్డెన్ అలంకరణ వస్తువులు,, ఆర్గానిక్ ఎరువులు, ఆర్గానిక్ ఆహార పదార్థాలు గురించి రోజ్ సొసై టీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సభ్యులు జానకి లక్ష్మికి వివరించారు.అనంతరం కేశినేని జానకి లక్ష్మీ మాట్లాడుతూ. సమాజంలో మొక్కలు పెంచాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. కాలుష్య నియంత్రణ ఒక చెట్ల పెంపకంతోనే సాధ్యమన్నారు. విద్యార్థులకి చిన్నతనం నుంచే నేచురల్ ఫార్మింగ్ పై అవగాహన కల్పించాలని సూచించారు. రోజ్ సొసైటీ కి తన సహకారం ఎప్పుడు వుంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు ఎస్.ఉషారాణి సెక్రటరీ జి.లక్ష్మి, ఇన్చార్జ్ పద్మప్రియ, మీడియా కో-ఆర్డినేటర్ అబ్బూరి రత్న లక్ష్మి, రోజ్ కమిటీ సభ్యులు అట్లూరి సుమ, లక్ష్మి తులసీ, సీతామహాలక్ష్మీ, ఉమా, ఛాయ, శుభ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మెకానిక్స్ అభివృద్ధికి సహకారం అందిస్తాను

**ఎంపీకేశినేని శివనాథ్ మెకానిక్స్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ కి ముఖ్యఅతిథిగా హాజరు**



**విజయవాడసెంట్రల్, మనంప్రతినిధి:** టూ వీలర్స్ మెకానిక్స్ వాహనాల తయారీలో వస్తున్న సాంకేతికను అందిపుచ్చుకోవాలని, అందుకు కావాల్సిన సహాయ సహాకారలను అందిస్తానని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం కార్మికులు, శ్రామికులకు అండగా నిలబడి వారి ఆర్థికాభివృద్ధి కి కృషి చేస్తోందన్నారు. న్యూ నవ్యాంధ్ర టూ వీలర్స్ మెకానిక్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆద్వర్యంలో ఆదివారం విజయవాడ రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న రైల్వే స్టేడియం మెకానిక్స్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఈ ఫైనల్ మ్యాచ్ కు ముఖ్యఅతిథిగా ఎంపీ కేశినేని శివనాథ్, దూదేకుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ కె.నాగుల్ మీరా, మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్నలతో కలిసి హాజరయ్యారు. ఫైనల్ మ్యాచ్ లో తలపడే నవరంగ్ మెకానిక్స్ జట్టు వర్సెస్ ఒన్ టౌన్ మెకానిక్స్ జట్టు సభ్యులకి ఎంపీ కేశినేని శివనాథ్ శుభాకాంక్షలు తెలిపారు. స్టేడియంలో మెకానిక్స్ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు.అనంతరం సరదాగా కాసేపు ఎంపీ కేశినేని శివనాథ్ క్రికెట్ ఆడారు ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ నిత్యం పనులు చేస్తూ జీవించే వారికి క్రీడలు ఆట విడుపు వుంటాయన్నారు. ఒక టీమ్ గా ఆడే క్రీడల వల్ల ఐక్యమత్యం పెరుగుతోందన్నారు. గెలుపు ఓటములను లెక్కలోకి తీసుకూడదన్నారు. క్రీడలు ఆరోగ్యం మెరుగుదలకు ఎంతో ఉపయోగంగా వుంటాయన్నారు. మెకానిక్స్ అందరూ ఒక ప్రొడక్ట్ తయారు చేసేందుకు క్లస్టర్ గా ఏర్పడితే ...అదనపు ఆదాయం రావటానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. నవరంగ్ మెకానిక్స్ జట్టు వర్సెస్ ఒన్ టౌన్ మెకానిక్స్ జట్టు కి జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్ లో ఒన్ టౌన్ మెకానిక్స్ విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు గొర్తి శ్రీనివాస చక్రవర్తి , న్యూ నవ్యాంధ్ర టూ వీలర్స్ మెకానిక్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.ప్రసాద్, జనరల్ సెక్రటరీ యం.శ్రీనివాసరావు, టిడిపి నాయకులు డాక్టర్ సంకే విశ్వనాథంతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# రౌడీషీటర్ లకు, సస్పెక్ట్ లకు కౌన్సిలింగ్



**విజయవాడ క్రైమ్ డిసెంబర్ 7 (మనం న్యూస్ )** విజయవాడ రూరల్ జోన్ పరిధిలోని రౌడీషీటర్ లకు, సస్పెక్ట్ లకు స్వయంగా కౌన్సిలింగ్ నిర్వహించిన డి.సి.పి బి.లక్ష్మీ నారాయణ ఐ.పి.ఎస్ ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఐ.పి.ఎస్., ఆదేశాల మేరకు డి.సి.పి.లు శ్రీ కృష్ణ కాంత్ పటేల్ ఐ.పి.ఎస్. , బి.లక్ష్మీ నారాయణ ఐ.పి.ఎస్. ఆధ్వర్యంలో ఏ.సి.పి. పోలీసు కమిషనరేట్ పరిదిలోని అన్నీ పోలీసు స్టేషన్ల మరియు టాస్క్ ఫోర్స్ కార్యాలయం లలో అయా పోలీసు అధికారులు వారి వారి సిబ్బందితో కలిసి ఆయా పోలీసు స్టేషన్ పరిదిలోని రౌడీషీటర్ లకు, లా ఆర్డర్ మరియు క్రైమ్ సస్పెక్ట్ లకు సస్పెక్ట్ లకు రూరల్ డి.సి.పి. శ్రీ బి.లక్ష్మీనారాయణ ఐ.పి.ఎస్. స్వయంగా కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ ఎలాంటి నేరాలకు పాల్పడకుండా నేర ప్రవృత్తిని మాని మంచి నడవడికతో, సత్ప్రవర్తనతో మెలగాలని, ఎటువంటి అసాంఘిక కార్యక్రామాలలో పాల్గోవడం చేయరాదని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అంతేకాకుండా గంజాయి మరియు ఇతర మత్తు పదార్ధాల వినియోగం, అక్రమ రవాణా చేయకుండా సత్ ప్రవర్తన మార్గంలో నడవాలని, ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలను దూరం చేసుకుని మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ప్రతి ఒక్కరిపై పోలీస్ వారి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎవ్వరైనా ఎక్కడైనా గొడవలు ఇతర నేరాలలో పాల్గొంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.